1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

కస్తూర్బపాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల,కళాశాలను శనివారం ఎంపీడీవో జయరాం నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను నేరుగా వంటగదిలో వెళ్లి వంట సరుకులను కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం, పోషకాలతో కూడిన భోజనం అందించాలని వంట నిర్వాహకులకు ప్రిన్సిపాల్ మాధవికి కీలక ఆదేశాలు ఇచ్చారు.పాఠశాల తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయురాలకు కీలక ఆదేశాలిచ్చారు.కార్యక్రమంలో ఎంపీఓ బద్రునాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్, పాఠశాల ఉపాధ్యా యురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -నవాబుపేట..

మండల పరిధిలోనిలోకిరేవు గ్రామంలో నిరుపేద వ్యక్తి నీరటి పెద్దజంగయ్య చనిపోవడంతో అతనికి ఆర్థిక స్థోమత లేక అంత్యక్రియలకు ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో నిరుపేద కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆ గ్రామ యువత సోషల్ అవేర్నెస్ లెజెండ్స్ టీం మెంబెర్స్ అన్నారు. అందరూ కలిసి మృతుని కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.కార్యక్రమంలో వెంకటమ్మ రజిత, హరికుమార్,అర్జున్,మాజీ సర్పంచ్‌సత్యం,భూపతిసింగ్,నర్సిములు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ ప్రారంభం

నవతెలంగాణ -నవాబ్ పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల ఇళ్ల నిర్మాణం కోసం ఒక మాడల్ హౌస్ ఉండాలని సదుద్దేశ్యంతో మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయం ఎదుట ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ను గత కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేయడంతో అదే స్థానంలో శనివారం ఎంపీడీవో జయరాం నాయక్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాంనాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవక తవకలు జరుగుకుండా పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీఓ భద్రనాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కొల్లినర్సింహులు, బంక వెంకటయ్య, యువత అధ్యక్షుడు నీలకంఠం చిర్ప సత్యం, ఎరుకలి రాము, క్షేత్ర స్థాయి అధికారులు జయపాల్ రెడ్డి, శివ, కారోబార్ లక్ష్మయ్య,ఆపరేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ -జడ్చర్ల

నారాయణ నాయక్ జన్మదినం సందర్భంగా.. పలు సేవా కార్యక్రమాల్లో.. యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ శ్రీ సత్తేశ్వర ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం.. రంగారెడ్డిగూడ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ తన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యశ్వర సేవా వృద్ధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్. అలాగే రంగారెడ్డిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డితో కలిసి పరీక్ష ప్యాడ్సను పంపిణీ చేశారు. అంతకుముందు జనంపల్లి శశికళ రెడ్డి నారాయణ నాయక్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ నాయక్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా పలు పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలు చేసినట్లు నారాయణ నాయక్ తెలిపారు.

మార్చి 25న ప్రాంతీయ పోస్టల్ పెన్షన్ అదాలత్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మార్చి 25న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ ప్రాంతీయ పోస్టల్ పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు మహబూబ్ నగర్ పోస్టల్ సూపరింటెండెంట్ విజయజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ వచ్చే నెల 20వ తేదీ అని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతం పోస్టల్ ఉద్యోగుల పెన్షన్ విషయాలకు సంబంధించిన ఫిర్యాదులను ది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్ట్ మాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైద్రాబాద్ -1 తెలంగాణ సర్కిల్ డాక్సదన్, 5వ అంతస్తు, ఆబిడ్స్, హైదరాబాద్- 500001 అనే చిరునామాకు పోస్ట్ ద్వారా పంపవచ్చునని ఆమె తెలిపారు.

నర్సరీలలో త్వరగా మొక్కలు పెంచాలి: ఎంపీడీవో



నవతెలంగాణ నవాబ్ పేట

నర్సరీలలో మొక్కలను త్వరగా పెంచేందుకు సిద్ధం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ పల్లెగడ్డ,రుద్రారం గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కల బెడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంచేందుకు బెడ్లను పరిశీలించారు .సకాలంలో మొక్కలు పెరిగితేనే వచ్చే వానకాలం సీజన్లో మొక్కలు నాటేందుకు త్వరగా పెరుగు తాయని సూచించారు.దీంతోపాటు సెగ్రిగేషన్ షెడ్డులో గ్రామ పంచాయతీ ద్వారా సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధా నాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీకి ఆదాయం రావాలంటే తడి చెత్త పొడి చెత్త సంబంధించి వేరు చేసేందుకు సంబంధించి కూలీలను పెట్టి పంచా యతీకి ఆదాయం వచ్చే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

వెంచర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో 2007 నుండి 2024 వరకు మిడ్జిల్ గ్రామపంచాయతీ పరిధిలో అయినటువంటి వెంచర్ లో హక్కుగా రావలసిన 10 శాతం స్థలాన్ని గ్రామపంచాయతీకి ఇవ్వని వెంచర్ యజమానుల పైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మాజీ వార్డు మెంబర్ల, జేఏసీ నాయకులు భాస్కర్ తో కలిసి శనివారం ఎంపీడీవో గీతాంజలికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీకి 10 శాతం స్థలం ఇవ్వకుండా కొంతమంది యజమానులు ఇష్టమొచ్చినట్లు ఎవరి స్తున్నారని చెప్పారు. గ్రామపంచాయతీకి రావలిసిన స్థలం రిజిస్టర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు మామిడిమాడా భాస్కర్,పట్నంగోపాల్ ముదిరాజ్, వడ్డే చంద్రశేఖర్, ముత్యాల ప్రవీణ్ కుమార్ రెడ్డి,రవీంద్ర, సురేష్ కుమార్, ఆనంద్ గౌడ్,జగన్ గౌడ్, రాఘవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- నవాబ్ పేట

అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇక తాను కోల్పోలేనని ఆలోచించి జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చౌడూర్ గ్రామానికి చెందిన యువకుడు చాకలి కృష్ణయ్య (22)ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌడూర్ గ్రామంలో చోటుచేసుకుంది. చాకలి కృష్ణయ్య మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ గత కొన్ని రోజుల క్రితం సర్జరీ చేసుకొని నడవలేని స్థితిలో లేవలేని స్థితిలో ఉండడంతో ఇక కోలుకోలేనేమోనని జీవితంపై విరక్తి చెంది తన వ్యవసాయ పొలంలో పురుగుల మందు సేవించి నేరుగా ఇంటికి వచ్చి పడుకోవడంతో తల్లి లక్ష్మమ్మ గమనించి కృష్ణయ్య పురుగుల మందు సేవించిన విషయంపై అనుమానంతో లేపడానికి వెళ్ళిన తల్లి వాసన గమనించి పురుగుల మందు తాగాడని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ లు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పంపగా మార్గమధ్యలోనే మృతి చెందాడని ఉస్మానియా ఆస్పత్రి డాక్టర్లు నిర్ధారణ చేయడంతో వెనుతిరిగారని తన కొడుకు మృతిపై ఎలాంటి అనుమానం లేదని తల్లి తండ్రి చాకలి ఫకీరయ్య లక్ష్మమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

జైలు అదాలత్ ద్వారా 6 ఖైదీలు విడుదల

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ , చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఆదేశాల మేరకు ,క్యాలెండర్ యాక్టివిటీస్ ప్రకారంగా శనివారం ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయ మూర్తి . కె.మమత రెడ్డి జిల్లా జైలు లో జైలు అదాలత్ ను నిర్వహించారు. జైలు అదాలత్ లో మొత్తం (06) కేసులను పరిష్కరించారు. జైలు లో ఉన్న ఖైదీలు వారు వారిపై మోపబడిన నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు. వారు అనుభవించిన జైలులో ఉన్న కాలాన్ని తీసివేసి, కొంతకాలం పాటు శిక్షకాలం పూర్తి అయిన తర్వాత వారిని విడుదల చేయమని జైలు అదాలత్ లో ఉత్తర్వులు ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ జైలు అదాలత్‌లో నలుగురు న్యాయమూర్తులు ఉప్పధ్యాయ్, విజయ్‌కుమార్,దరావత్ ఉదయ్ నాయక్, సయ్యద్ జకీయ్య సుల్తానా,మొహమ్మద్ ఉమర్, మల్లరెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ,జైలర్ ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో శ్రీశైలం సొరంగం

- ఎస్ఎల్‌బీసీ లో కూలిన టన్నెల్
- 8 మంది కార్మికుల లభించని ఆచూకీ
- ప్రమాదంలో శ్రీశైలం సొరంగం..
- ఆర్మీ సైనికుల సహకారం కోరిన మంత్రులు
- మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో జరిగిన ప్రమాదంలో 8 మంది కూలీలకు సంబంధించిన వ్యక్తుల ఆచూకీ లభించలేదు. ఘటనపై నీటిపారుదల శాఖ ముఖ్య సలహాదారు ఆదిత్య దాస్ ఐజీ సత్యనారాయణ అగ్నిమాపక డిజి జీవి నారాయణరావు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ లు కలిసి సహాయ సహకారలపై చర్చించారు.క్షతగాత్రుల వివరాలు వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ప్రమాదానికి గురైన వారిని మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు శనివారం జరిగిన ఈ ఘటనలో ఆచూకీ తెలవకుండా పోయిన వారిని మిల్టరీ సైన్యం సహాయ సహకారాలు తీసుకోవాలని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావులు అధికారులను ఆదేశించారు. దాదాపుగా 50 మందికి పైగా కార్మికులు సొరంగంలోకి వెళ్ళగా.. ప్రమాదం అనంతరం 8 మంది కార్మికులు మినహా మిగతా వారందరూ ప్రాణాలతో బయటపడటం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురు మట్టిలో చిక్కుకోగా వారిని వెంటనే తోటి కార్మికులు బయటకు తీసుకువచ్చారు. వీరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు.ఎస్ఎల్బీసీ టన్నల్ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన వారిలో పంజాబ్ కు చెందిన గురుజిత్ సింగ్, జమ్మూ కాశ్మీర్ కు చెందిన సన్నిహిత సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీనివాసులు, మనోజ్ రూపెన్, జారండ్ కు చెందిన సందీప్, సంతోష్, జట్యాఇరాన్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ తమ కార్యక్రమాలను రద్దు చేసుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని.. ప్రమాదానికి దారి తీసిన వివరాలు.. టన్నెల్‌లో చిక్కుకుపోయిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.





టన్నల్ లో చిక్కుకుపోయిన వారి ఆచూకీ కోసం రిస్క్ టీం ఆధ్వర్యంలో సహాయక కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ పనులను ఏమాత్రం పట్టించుకోలేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిలిచిపోయిన ఎస్ఎల్బీసీ పనులను నాలుగు రోజులుగా పునరుద్ధ రిస్తున్నారు. శనివారం కార్మి కులు ఇంజనీర్లు 14 కిలోమీటర్ల దగ్గర రివిట్మెంట్ పనులు నిర్వహిస్తున్నారు. 43 కిలోమీటర్ల సొరంగం పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆదేశించింది.లైనింగ్ నుండి పెద్ద శబ్దం వచ్చి మన్ను నీళ్ల చుట్టుముట్టాయి. మూడు మీటర్ల మేర రివిట్ మెంట కూలి సొరంగంలో పడింది. ఎస్ ఎల్ బీసీ పూర్తి అయితే నల్లగొండ జిల్లాకు తాగు సాగు నీరు సమస్య తీరుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఎస్ఎల్బీసీపై దృష్టి పెట్టింది. సవరించిన అంచనాలకు అనుగుణంగా చివరి బడ్జెట్లో ఎస్ఎల్ బీసీ పూర్తి చేయడానికి 4650 కోట్లు. కేటాయించారు. పిల్ల కాలువలకు మరో 294.18 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండ జిల్లా నకిరేకల్ మునుగోడు, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి తదితర 18మండలాల పరిధిలో 66 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అందుకే శరవేగంగా పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టింది.

ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకోవడం స్వాగతిస్తున్నాం. అయితే పనులు జరుగుతున్న ప్రదేశాలలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. గతంలో ఎడమ గట్టు విద్యుత్ ప్లాంట్ లో చెలరేగిన మంటల వల్ల 9 మంది కార్మికులు చనిపోయారు. ఆ ప్రమాదం నుండి అధికారులు కాంట్రాక్టర్లు గుణపాఠం తీసుకుని మెరుగైన నిర్మాణాలు చేపట్టాలి. ఈ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్లే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎస్ఎల్బీసీలో 8 మంది ఆచూకీ లేకుండా పోవడం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎనిమిది మందిని కాపాడాలి. ప్రమాదాలకు గురైన వారికి మెరుగైన వైద్యం ఆర్థిక సహయం చేయాలని కోరుతున్నాం.

వర్థం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

2023 నవంబర్ 12న ఉత్తరకాశిలో నిర్మాణంలో ఉన్న సిల్క్యారా సొరంగంలో 41 మంది కార్మికులు చిక్కుకున్నారు. ఆ క్రమంలో సొరంగం కూలిన 17 రోజుల తర్వాత వారిని కాపాడటం విశేషం. సొరంగంలోని సిల్క్యారా విభాగంలో 60 మీటర్ల దూరంలో శిథిలాలు పడిపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. వెంటనే అక్కడి ప్రభుత్వం అప్రమత్తమై, చిక్కుకున్న కార్మికులకు ఆక్సిజన్, నీరు, విద్యుత్, ప్యాక్ చేసిన ఆహారం అందించేందుకు చిన్న స్టీల్ పైపుల ద్వారా సహాయక చర్యలు చేపట్టింది.

మట్టి తొలగింపు : ఆహారం, నీరు అందించడంతో కార్మికులు క్షేమంగా ఉన్నారు. నిరంతరం మాట్లాడేందుకు 'ల్యాండ్‌లైన్'ను ఏర్పాటు చేశారు. అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసేందుకు ఎండోస్కోపిక్ కెమెరాను కూడా ఉపయోగించారు. ఆ క్రమంలో 800 మిల్లీమీటర్ల పైపు ద్వారా కార్మికులను బయటకు తీసుకురావడానికి ర్యాట్ హోల్ మైనింగ్ చేపట్టి మట్టి తొలగింపు పనులను పూర్తి చేశారు. పలు రకాల అవాంతరాలు ఎదురైనా, రెస్క్యూ అపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. చివరకు 41 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

ఇక్కడ కూడా..

ఇప్పుడు తెలంగాణలోని శ్రీశైలం టన్నెల్ ప్రమాదం విషయంలో కూడా ఇలాంటి సహాయ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. తెలంగాణ టన్నెల్ ప్రమాదం ఉదయం 8 గంటలకు జరిగినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో 8.30 గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారు. అదే సమయంలో టన్నెల్లో ఓ వైపు నీరు లైక్ కావడంతో మట్టి కుంగిపోయి శబ్దం వచ్చింది. దీంతో టీబీఎం ఆపరేటర్ అప్రమత్తమై వెంటనే 42 మంది కార్మికులను అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చారు. కానీ బోరింగ్ పరిధిలో ఉన్న 8 మంది కార్మికులు మాత్రం బయటకు రాలేకపోయారు. ఈ క్రమంలో వారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు కూడా ఈ ప్రమాద ఘటనపై స్పందించారు. తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ సహా ఇతర అధికారులను ఆదేశించారు.

పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

నవతెలంగాణ నవాబ్ పేట.

మండల పరిదిలోని ఇప్పటూర్ గ్రామపంచయితి సంబంధించిన ట్రాక్టర్‌ను గ్రామంలోని హెూమియో హాస్పిటల్ దగ్గర ఉంచడం తో ట్రాక్టర్ యొక్క బ్యాటరిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించి ఉంటారని పంచాయతీ కార్యదర్శి కల్పన పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.



బ్యాటరీ స్ప్రేయర్ పంపులు పంపిణి



నవతెలంగాణ-హన్వాడ

మండల పరిధిలో నీ కారంతండా గ్రామం లో రైతులకు ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో20లీటర్లు బ్యాటరీ స్ప్రెయర్ పంపులు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా రాయుడు ప్రకాష్ ఐసీఐసీఐఫౌండేషన్ డెవలప్మెంట్ అధికారి హాజరై మాట్లాడారు పెట్రోల్ డీజిల్ పంపులు వాడడం వల్ల వాతావరణం కలుషితం అవుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు ఆలోచించాలన్నారు. పురుగు మందులు వాడడం వల్ల కాన్సర్ బారిన పడే ప్రమాదం ఉన్నదన్నారు. స్ప్రెయర్ పంపులు తక్కువ ధరకు రైతులకు అందిస్తున్నామన్నారు. వీటిని ఉపయోగించుకొని రైతులు సేంద్రియ వ్యవసాయం చేసి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐసీఐసీఐ ఫాండేషన్ ప్రతినిధి జుట్ల రవికుమార్,పంచాయతీ కార్యదర్శి వంశీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పదేండ్ల విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యింది : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పది యేండ్ల విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యింది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. క్రిష్టియన్ పల్లి లోని ప్రభు త్వ ఎంవిఎస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో పది కోట్ల రూపాయల తో నూతనంగా నిర్మించనున్న బాలికల హాస్టల్ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో గత పది సంవత్సరాలు కనీస మౌలిక సదుపాయాలను కూడా గత ప్రభుత్వం కల్పించలేక పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలం గాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, ఓబిసి సెల్ రాజు గౌడ్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణం లోని విద్యుత్ భవన్ వద్ద వ్యవసాయ అవసరాలకోసం 20 మంది రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాన్స్ఫార్మర్ లను అంద జేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టి లో ఉంచుకొని రైతులు వేసిన పంటలు ఎండి పోరాదనే ఉద్దేశం తో తాను ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయ డం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభు త్వం ఏర్పడిన వెంటనే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశా మన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయం అంటే దండుగ కాదు , పండుగ అని భావించే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. రైతు క్షేమంగా ఉంటేనే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు.శనివారం 20 మంది రైతులకు ట్రాన్స్ఫార్మర్ లు పంపిణీ చేస్తున్నామని త్వరలో మరికొందరికి ట్రాన్స్ఫార్మర్ లు పంపిణీ చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తు లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు గృహ అవసరాలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు హన్వాడ మండలం లోని గొండ్యాల లో 132 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయించు కోవడం జరిగిందన్నారు. ఆరు 33/11 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేసుకున్నామని ఆయన తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రైతు సమస్యలను తెలుసుకొనేందుకు ప్రజావాణి తరహా కార్యక్రమం నిర్వహించాలని ఆయన విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈపివి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేంకటాద్రి, ఓబిసి సెల్ రాజుగౌడ్, మహబూబ్ నగర్ మండలం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ చంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, సిరిగిరి మురళీధర్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ధర్మపూర్ నర్సింహారెడ్డి, అనుప ఆంజనేయులు , రామస్వామి, బొట్టు శ్రీను, యాదన్న యాదవ్, తులసి రామ్ నాయక్ విద్యుత్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయసేవలపై అవగాహన

నవతెలంగాణ నవాబ్ పేట



రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ,చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మహబూబ్ నగర్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ స్పెషల్ మొబైల్ కోర్టు కం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ మునవర్ హుస్సేన్ ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రామంలో నల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్)స్కీమ్ అండ్ లాస్ రిలేటింగ్ టు ఉమెన్) పై న్యాయ అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్ ఆక్ట్ గురించి మాట్లాడారు.వయో వృద్ధులైన పెద్దవారిని తమ కొడుకులు మంచిగా చూసుకోకుండా, వారి బాగోగులు పట్టించుకోకుండా, చదవడానికి విదేశాలకు వెళ్లిపోతున్నారు.కొడుకు కోడలు ఉమ్మడి కుటుంబంలో ఉండటానికి ఇష్టం లేక వయో వృద్ధులైన అత్త మామలను మంచిగా చూసుకోకుండా ఏదో అనాథ ఆశ్రమంలో వదిలి వెళ్లిపోతున్నారు.ఇలాంటి వారి గురించే కొన్ని హక్కులు,చట్టాలు వచ్చాయి అని చట్టాలపై అవగాహన కల్పించారు.మీకు ఏమైనా సమస్యలు వుంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,మహబూబ్ నగర్ ను సంప్రదించి న్యాయ సహాయం పొందవచ్చని తెలియచేసారు. సలహాలు,సూచనలు ఇచ్చారు. మహిళలకు సంభందించిన చట్టాల గురించి మాట్లాడినారు.అలాగే వచ్చే నెల మార్చి 8- 03-2025న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజ్ యాదవ్.రవి కుమార్ యాదవ్ సీనియర్ న్యాయవాది.రామకృష్ణ గౌడ్ న్యాయవాది నవాబ్ పేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఎమ్ విక్రమ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ నాయకులు యాదయ్య మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి , కేశవులు,మాదవులు, లక్ష్మి నారాయణ గోవర్దన్ పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ పెబ్బేరు

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐదున్నర కోట్లతో 5000 మెట్రిక్ టన్నుల మార్కెట్ గోడౌన్ నిర్మాణానికి, గత ఏడాది అగ్ని ప్రమాదానికి గురైన గోడౌన్ పునరుద్ధరణకు మూడు కోట్ల నిధులతో శంకుస్థాపన,కార్యాలయం ఆఫీస్ నిర్మాణానికి 44 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సవ్యంగా సాగుతుంది అన్నారు. వనపర్తి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎప్పటికప్పుడు వనపర్తి అభివృద్ధిపై నివేదికలు ఇస్తూ మంజూరు చేసుకుంటున్నారు అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని అమలు చేస్తున్నామని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మార్కెట్ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీరం లక్ష్మారెడ్డి నీ పరామర్శించిన మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారన్న తెలుసుకొని మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్, సురేందర్ గౌడ్ ఉన్నారు

చిన్నారులకు టీకాలు

నవతెలంగాణ- పాన్‌గల్

మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు నెలవారీ టీకాలను హెల్త్ సూపర్వైజర్ రామయ్య వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు పోషక విలువలు కూడిన ఏ లాంటి ఆహార పదార్థాలు అవగాహన కల్పిం చారు మానసిక, శారీరక మానసిక , ఆహారం ఇవ్వడం, పాలు పట్టడం తెలియజేసి ఎదుగుదలకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు పిల్లల వయస్సును బట్టి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల



నవతెలంగాణ -ఆత్మకూరు.,

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ చర్ల పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల ఒకటి నుండి ప్రారంభమవుతాయని ఉత్సవాల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం దగ్గర పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డి వెంకట నరసింహారావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నిర్వహించడం మాదిరి ఈ సంవత్సరం మార్చి ఒకటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని బ్రహ్మోత్సవాలు సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సదుపాయం కల్పించడం ,వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలకు పరమేశ్వర స్వామి చెరువులో బోట్లను ఏర్పాటు చేయుటకు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి చురువ తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. మార్చి 3న కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఉత్సవాల ప్రధాన కార్యదర్శి సాయి రాఘవ మాట్లాడుతూ.. మునుపెన్నడూ లేని విధంగా శ్రీ పరమేశ్వర స్వామి ఆలయానికి మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. చెరువులో బోట్ల నిర్వహణకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మార్చి మూడో తేదీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పల్లకి సేవ ఉంటుందని సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నాగేష్, వైస్ చైర్మన్ యాదగిరి శెట్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, రహమతుల్లా, తులసి రాజు, రామ లక్ష్మారెడ్డి, షబ్బీర్, నాగేశ్వర్, దామోదర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పౌష్టికాహారం,ఆరోగ్యంపై శిక్షణ

నవతెలంగాణ -ఆత్మకూరు

అత్మకూరు పట్టణంలో మహిళా సమైక్య భవనం నందు శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో మహిళా సమాఖ్య వారికి పౌష్టికాహారం ఆరోగ్యం మరియు వాస్ కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు కొత్తకోట ఏపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. మహిళా సంఘంలో ఎక్కువగా పేదరికంలో ఉంటారు, కావున వారికి పౌష్టికాహారం ఆరోగ్యం పై అవగాహన కల్పించడం కోసం ఇట్టి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మహిళలు గర్భం దాల్చిన అప్పటినుండి ముసలితనం వరకు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆరోగ్యం పై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ఏపిఎం నాయక్, ఐసిడిఎస్ పిడి లక్ష్మమ్మ తిప్పడంపల్లి ఆరోగ్య సిబ్బంది ప్రమీల, మండల మహిళా సంఘం అధ్యక్షులు, సభ్యులు, మహిళా సమాఖ్య సిసిలు అన్వర్ పాష, ఆంజనేయులు, వివిధ గ్రామాల సమాఖ్య అధ్యక్షులు, బుక్ కీపర్లు మహిళలు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబాయి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ను చిన్నంబావి మండల మాజీ జెడ్పిటిసి కే సి రెడ్డి వెంకట్రా మ మ్మ చిన్నారెడ్డి సందర్శించారు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందానికి జెడ్పిటిసి అభినందనలు తెలియజేసి ప్రిన్సిపాల్ సుజాతను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. గత సంవత్సరంలో పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం జరిగిందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషితో జిల్లా రాష్ట్రస్థాయిలో జిల్లా, రాష్ట్ర సాయి లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గత వర్షాకాలంలో ఉరుములు మెరుపులతో సిసి ఫుటేజ్ కి సంబంధించిన పరికరాలు కాలిపోవడం జరిగిందని అప్పట్లో తన దృష్టికి రావడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపాల్ కు మాజీ జెడ్పిటిసి హామీ ఇవ్వడం జరిగింది . పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మాజీ జెడ్పిటిసి పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

బీరం లక్ష్మారెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రులు

నవ తెలంగాణ- వీపనగండ్ల



కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి గత కొద్ది రోజులు అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లు లక్ష్మారెడ్డిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మేడిపల్లి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు మాజీ ఎంపీపీ శ్రీధర్ శ్రీధర్ రెడ్డి పెంట్లవెల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ , సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి అభివృద్ధికి పూర్తి సహకారం

• వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
• నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనుల్లో వేగవంతం పెంచాలని, వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా నిర్మాణానికి, వ్యవసాయ శాఖ మంత్రితోపాటు టూరిజం శాఖ మంత్రి





జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవితో కలిసి శాసనసభ్యులు మేఘారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం వెల్టూరు గ్రామ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సంఘం ను వారు సందర్శించి చేనేత కార్మికులతో మాట్లాడారు, ఇక్కడ కార్మికులు తయారు చేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యులు మేఘారెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు ఆయన సానుకులంగా స్పందించారు. ఉన్ని చేనేత పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని మంత్రి ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దమందడి మండలంలో నిర్మించే 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు.

నరసింహ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల.

నరసింహ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో సీపీఐ(ఎం) వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నరసింహ 34 వర్ధంతి సభను పార్టీ శాఖ కార్యదర్శి నక్క ఈశ్వర్ నిర్వహించారు.నరసింహ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య బాలస్వామి, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాల్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ నరసింహ 1991 ఫిబ్రవరి 22న నరహంతక నక్సలైట్ల గుండాల చేతిలో బాంబు దాడిలో చనిపోవడం జరిగిందన్నారు. నరసింహ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో హాస్టల్ విద్యార్థుల సమస్యల నిరంతరం పోరాటాలు నిర్వహించే వారన్నారు . కరువు సమయంలో అంబలి కేంద్రాలు నిర్వహించి పేదవాళ్లకు అండగా నిలిచి, భూ పోరాటంలో ముందుండి పాల్గొని వారన్నారు పెబ్బేర్ కళాశాలలో ఏబీవీపీ అడ్డగా ఉంటే అక్కడ ఎస్ఎఫ్ఐ జెండాలు నాటి కళాశాల ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ని గెలిపించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య బాలస్వామి గ్రామ నాయకులు ఆశన్న, ఈశ్వర్ ,వెంకటేశ్వర గౌడ్, రాముడు రామకృష్ణ ,నవీన్ గ్రామ రైతులు రవీందర్ రెడ్డి ,నక్క విష్ణు ,రాజు ,భరత్ రెడ్డి, రామ కృష్ణ శీను ,మిద్దె వెంకటయ్య ,కృష్ణయ్య పాల్గొన్నారు



దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి పామా యిల్ సాగును పెంచాలి

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగును పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాష్ట్ర ఆబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి దేవరకద్ర నియోజకవర్గం లోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో ప్రీ యూనిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పామ్ ఆయిల్ రైతులతో ఏర్పాటు చేసేటటువంటి బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ. భారతదేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంటనూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారన్ విలువలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందని అన్నారు. దేశంలో వంట నూనెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాలలో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు .తక్కువ పెట్టుబడితో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమేనని అని అన్నారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వ ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందని. మొక్కల పంపిణీతో మొదలుకొని డ్రిప్, ఫోర్ సంవత్సరాల వరకు అంతర్పంట సబ్సిడీ కింద ఎకరాకు 4200 ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకొని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని అన్నారు. ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందని త్వరలో 25 వేలకు చేరుకుంటుందని అన్నారు. ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ ఆగస్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని అదేవిధంగా బీచుపల్లి వద్ద ఉన్న వేరుశనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీ గా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.రైతులు పంట మార్పిడి వైపు ఆలోచించాలని వనపర్తి జిల్లాలో 11 ఎకరాలలో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు. దేవరకద్ర శాసనసభ్యులు, వనపర్తి శాసనసభ్యు లు అడిగినటువంటి అన్ని అభివృద్ధి పనులను మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సంకిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయినవారు కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనుకాడమని ఆయన హామీ ఇచ్చారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అనే, బడుగు, బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇంటింటి సర్వే, కుల గణన విజయవంతంగా పూర్తిచేసి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. క్యాక్రమంలో స్థానిక శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి,. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్ రావు, ఉజ్జనవన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ జాస్మిన్ భాష, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ,అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, పిఎసిఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ బంగారు శ్రీను పై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

నవతెలంగాణ -ఆత్మకూరు

మాజీ ఎంపీపీ బంగారు శ్రీను పై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో బాబా కాలనీలో నీ టీఎన్జీవో బిల్డింగ్ పక్కనఉన్న 20 ఫీట్ల రోడ్డుకు అడ్డంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమ కట్టడాన్ని చేస్తున్న మాజీ ఎంపీపీ బంగారు శ్రీను పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా బాబా కాలనీలో నిర్మించిన వెంచర్లో 10శాతం ల్యాండ్ పూర్తి వివరాలు ఇవ్వాలని ఆత్మకూరు పట్టణంలో అనేక వెంచర్ల లో ఉన్న 10శాతం ల్యాండ్ కమ్యూనిటీ పర్పస్ కోసం ప్రజల అవసరాల కోసం 10శాతం ల్యాండ్ వెంచర్ల లో తప్పనిసరిగా ఉండాలని అది మున్సిపాలిటీ పరిధిలో అప్పటి గ్రామ పంచాయతీ ఇప్పటి మున్సిపాలిటీ పరిధిలో ఉండాలి కానీ ఈ ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాదారుల చేతులకు అసెస్మెంట్ నెంబర్లు ఇచ్చి మున్సిపల్ కమిషనర్లు టిపివోలు పర్మిషన్లు ఇచ్చి 10శాతంల్యాండ్లను కబ్జా గార్ల చేతుల్లో పెట్టారు. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల సహాయ కార్యదర్శి కే మోష అమరచింత మండల కార్యదర్శి అబ్రహం ,భాస్కర్, ఏఐవైఫ్ నాయకులు ఎండి కుతుబ్ , నరసింహ శెట్టి ,రవీందర్, శేఖర్, గీతమ్మ పాల్గొన్నారు.

మంత్రులకు ఘన స్వాగతం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా మర్రికుంట దగ్గర వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, శాలువాతో, పూల బొకేలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. వనపర్తి ఎమ్మెల్యేగా మెగా రెడ్డి ఉన్నందుకు వనపర్తి నియోజకవర్గం ప్రజలు ఎంతో అదృష్టవంతులని వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం మా దగ్గరకు వచ్చి ప్రతి సమస్యను తెలుపుతాడని నియోజక వర్గ అభివృద్ధి కోసం మా దగ్గరకు తీసుకువచ్చిన ప్రతి సమస్యను మేము సహాయ సహకారాలు అందిస్తున్నామని వనపర్తి అభివృద్ధి కోసం ప్రతి క్షణం కష్టపడే నాయకుడు ఎమ్మెల్యేగా ఉన్నందున వనపర్తి నియోజకవర్గం ప్రజలు అదృష్టవంతులని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో అందరూ కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు 10 లక్షల ఆరోగ్య భీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కి గ్యాస్ సిలిండర్ 2 యూనిట్ల విచిత కరెంటు 2 లక్షల రుణమాఫీ రైతు భరోసా లాంటి పథకాలు గ్రామస్థాయిలో ఇంటింటికి ప్రచారం చేసి కాంగ్రెస్ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు, కోఆప్షన్ మెంబర్స్ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళ, సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ,ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి వర్క్స్, బోర్డ్ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతిని మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజా వాగ్గేయకారుమాట్లాడుతూ ప్రకాష్ మాట్లాడుతూ. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, ఖిలావత్ ఉద్యమ నాయకుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న పోరాట యోధుడని భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పనిచేశారని ఆయన అన్నారు. దేశ స్వాతంత్రం కోసం జైలుకు వెళ్లిన నాయకుడని ఈయన మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో కలిసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. నిన్న కునాల హక్కుల కోసం రిజర్వేషన్ల కోసం జరిగినటువంటి పోరాటంలో ఈయన పాల్గొన్నారు. ప్లాటో మౌలానా ఈయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటారని జాతీయ ముస్లింల దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. దానికి భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో ఘనంగా సత్కరించిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి రాజా చారి, డాక్టర్ నాయక్ అంటే నరసింహ శర్మ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య పాలిటెక్నిక్ విశ్రాంత ఉపాధ్యాయుడు భగవంతుడు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు కోనూరు వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

ప్రజా ఉపయోగ పనులపై అధికారులు దృష్టి సారించాలి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనులలో వేగవంతం పెంచాలని, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి నేను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాడు వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెలుతురు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర మంత్రులు నిర్మాణానికి, వేశ్య శాఖ మంత్రితోపాటు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి గార్లతో కలిసి వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం వెలుతురు గ్రామ చేనేత కాలనీలోని కొన్ని పారిశ్రామిక సంఘమును వారు సందర్శించి చేనేత కార్మికులతో మాట్లాడారు, ఇక్కడ కార్మికులు తయారుచేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆర్ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా వనపర్తి శాసనసభ్యులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు అందుకు సానుకూలంగా ఉంది చేనేత పరిశ్రమలు పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం మందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మంత్రి ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారి బుర్రవాకి స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దమందడి మండలంలో నిర్మించే పదివేల మెట్రిక్ట్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్. నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.

రసాభాసగా ఇసుక వేలం పాటలు

- అధికారుల తీరుపై నిరసన తెలిపిన గుత్తేదారులు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు తాసిల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం పాటలు రసా బసగా సాగాయి. ఇటీవల అధికారుల తనిఖీలో సీజ్ అయిన 546 ట్రాక్టర్ల ఇసుకకు పెబ్బేరు రెవెన్యూ అధికారులు శనివారం పెబ్బేరు తహసీల్దార్ ఆఫీసులో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి మండలం నాగవరం తండాకు చెందిన శంకర్ నాయక్ రూ.1820- కి వేలం పాడగా వేలంలో పాల్గొన్న కొందరు వ్యతిరేకించారు. వేలం పాటను వాయిదా వేయాలని వాగ్వాదానికి దిగారు. జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లి తమ గోడును విన్నవించుకున్నాక వేలం పాట పెట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు జీవో నెం. 10 ప్రకారం రూ.1800- ప్రారంభ ధర నిర్ణయించగా.. తమకు పాత ధర రూ.1130 గానే ఇవ్వాలని కోరారు. ఒకవేళ వేలంలో ఎంతో కొంతకు పాడి తీసుకుంటే సామాన్యులకు రూ.3100 కు- ఇవ్వాల్సి వస్తుందని. అప్పుడు ఇళ్లు కట్టుకునే ప్రతి ఒక్కరు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. శంకర్ నాయక్ పాడిన ఆ పాటను వెనక్కి తీసుకోవాలని కొంత సేపు పెబ్బేరు మండలం రామాపూర్ గ్రామానికి చెందిన వారు వాగ్వాదం పెట్టుకున్నారు. తహసీల్దార్ లక్ష్మి వాళ్లకు నచ్చజెప్పాలని చూపినా వానకపోవడంతో వేలం పాటను ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్షన్ ను నిర్వహిస్తున్నామని, జీవో ప్రకారం 1 క్యూబిక్ మీటర్కు రూ.600 చొప్పున రూ.1800 ధర నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం రామాపూర్కు చెందిన హర్షవర్ధన్ రెడ్డి రూ.1821 పాడగా, వనపర్తి మండలం నాగవరం గ్రామానికి చెందిన నరేష్ రూ" 1822 పాడి 546 ట్రాక్టర్ ల ఇసుక ను దక్కించుకున్నారు. వెంటనే రామాపూర్ గ్రామస్థులు అందోళన చేశారు. వేలం దక్కించుకున్న వారు ఆ ఇసుక దగ్గరికి వచ్చి ఎలా తీసుకెళ్తారో తమ గ్రామం వద్దనే తేల్చుకుంటామని హెచ్చరించారు. జరిగిన ఈ వేలం పాటను అధికారులు రద్దు చేసి తమకే పాత ధరకు అప్పజెప్పాలని డిమాండు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

ఇల్లు కోల్పోయిన బాధితులను ఆదుకుంటాం



నవతెలంగాణ-వంగూరు

జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి అయిన మార్గమధ్యంలో ఉన్న చారగొండ గ్రామంలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకుంటామని శనివారం తహసీల్దార్ సునీత రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరం దగ్గరికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాధితుల దగ్గరికి వచ్చి మీరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి భరోసా కల్పించారు. 12వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు శనివారం విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, సీపీఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీను, డీటీ విద్యాధర్ రెడ్డి, బాధితులు తదితరులు ఉన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతిని స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మాజీ జడ్పీటీసీ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాయకులు గోపాల్, పరుశ పాకుల శేఖర్ సైదులు రేష్మ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-కల్వకుర్తి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాలలో భాగంగా కల్వకుర్తిలో 23న జరిగే కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను శనివారం పట్టణంలోని సేవలాల్ భవన్ వద్ద ఆవిష్కరించారు. 23న జరిగే సేవలాల్ మహారాజ్ జయంతికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరవుతారని నిర్వాహకులు నిరంజన్ నాయక్ తెలిపారు. గిరిజన సోదరులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శివరం, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తాడూర్

మండల పరిధిలోని ప్రజల భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ మండల పరిధిలోని గల భూ సమస్యలను ధరణి సమస్యలను డీఎస్ పెండింగ్‌లో ఉన్న వాటిని ధరణి పుస్తకాల పంపిణీలో జాప్యం లేకుండా సమగ్ర భూ సర్వే నిర్వహించి చిన్న చిన్న సమస్యలను కూడా సానుకూలంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు గోరెట్ల సతీష్, శివ, హుస్సేన్, వసీం సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణానికి విరాళం



నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే శివపార్వతుల కళ్యాణానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ.లక్ష 16వేల విరాళం అందజేశారు. శివపార్వతుల కళ్యాణానికి హాజరుకావాలని దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరాజు, మసున రాజు శనివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ మేరకు కళ్యాణానికి సంబంధించి విరాళం ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం, బీఆర్ఎస్వీ కల్వ కుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, ఆలయ కమిటీ సభ్యులు యం.రాజు, మాసుల రాజు, రమేష్ యాదవ్, దేవయ్య, చింతమోనీ రామస్వామి ఉన్నారు.

శివ స్వాములకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-అచ్చంపేట

మహాశివరాత్రి దర్శనానికి శ్రీశైల పుణ్య క్షేత్రానికి పాదయాత్ర ద్వారా వెళుతున్న శివ స్వాములకు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు, ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. భారతదేశంలో హిందూ, ముస్లింలు ఐక్యతగా ఉండాలని సంకేతాన్ని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, డివిజన్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖదీర్, వైస్ ప్రెసిడెంట్ గౌస్, జనరల్ సెక్రటరీ కరీం, మన్సూర్ ఖాజ, శమీ, చాంద్ పాషా, ముస్లింలున్నారు.

'బీఎస్ఎన్ఎల్ సేవలు కొనసాగించాలి'



నవతెలంగాణ-వంగూరు

బీఎస్ఎన్ఎల్ సేవలను కొనసాగించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ దేశనేని పండిత రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లాలో జరిగిన స్టేట్ అడ్వైజర్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు, ఉప్పునుంతల, చారకొండ, మండలంలోని కొండారెడ్డిపల్లి, మార్చినోనిపల్లి, మిట్ట సదగోడు, నూకల చింత వాడిక, పెనిమెళ్ళ, అయ్య వారిపల్లి, పెద్దాపూర్ గ్రామాలలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

సోల్ సదస్సులో శివకుమార్

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఢిల్లీలోని భారత మండపంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్(సోల్) నిర్వహిస్తున్న సదస్సులో ముఖ్య అతిథులుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, భూటాన్ ప్రధాని త్సేరింగ్ తొంగ్గే పాల్గొన్న సదస్సులో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు జి.శివకుమార్‌కు అవకాశం దక్కింది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ దేశానికి ప్రతి రంగంలో ప్రపంచ స్థాయి శక్తి సామర్థ్యాలు ఉన్న నాయకులు అవసరం ఉందని, భారత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రపంచ స్థాయి పరిష్కారం చూపగల సత్తా ఈ సదస్సుకు ఉందని తెలిపారు. 2రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో అనేక మంది వక్తలతో కలిసి సందేశం వినే అవకాశం దక్కిందని తెలిపారు. అనంతరం సోల్ ఇంచార్జి డైరెక్టర్ సౌరబ్ జోహారి చేతుల మీదగా శివ కుమార్‌కు ప్రశంసపత్రం అందజేశారు.

కబడ్డీ ఛాంపియన్ షిప్‌కి విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులైన బాస్రిన్, ఆది శైలజ అలాగే గ్రామ పూర్వ విద్యార్థి తలారి హరీష్‌లు వికారాబాద్ జిల్లాలో 34వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియన్ షిప్‌కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు తెలిపారు. విషయం తెలిసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాయ బృందానికి, పీడీని అభినందిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన ప్రతిభ కనపర్చి భవిష్యత్తులో కన్నతల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

సోషల్ ఆడిట్‌కు సహకరించాలి : ఎంపీడీవో కృష్ణయ్య



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలో అధికార బృందం నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌కు సంబంధించిన శాఖ అధికారులు సహకరించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శనివారం మండలంలోని బొమ్మరాసిపల్లి గ్రామాన్ని సందర్శించి, సోషల్ ఆడిట్ టీమ్‌కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని, గత సంవత్సరంలో చేపట్టిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులను, రికార్డులను సోషల్ ఆడిట్ టీమ్‌కు అందించేందుకు పంచాయతీ కార్యదర్శికి, ఫీల్డ్ అసిస్టెంట్, సంబంధిత టీఏ, ఈసీలకు సూచించారు. నర్సరీని సందర్శించి విత్తనాలు మొలకెత్తని బ్యాగుల్లో క్రొత్త విత్తనాలు నాటాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించి అన్ని రికార్డులను అప్‌డేట్ చేసి చూయించాలని, గ్రామంలో పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో నర్సింహా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఈసీ కిషన్, టీఏ రేణమ్మ, ఎఫ్ఏ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇంటి ముట్టడిని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్

నవతెలంగాణ-బల్మూరు

దేవరకొండ నుంచి నాగర్‌కర్నూల్ మీదుగా పోయే బైపాస్ రోడ్డుకు చారకొండలో ఉన్న ప్రధాన రహదారి గుంట ఉన్న దళితులు బడుగు బలహీన వర్గాల ఇల్లు పూర్తిగా నేలమట్టం చేయడం జరిగింది. నేలమట్టం చేసిన ఇళ్ల బాధితులకు న్యాయం చేయాలని ఇళ్ల స్థలాలు చూపించి డబల్ బెడ్ రూమ్ నీళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడంతో కొండారెడ్డిపల్లిలో ఉన్న ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపడుతున్నామని సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి 24వ తారీఖున చారగొండ బైపాస్ రోడ్డులో 29 కుటుంబాలు రోడ్డు వైపు ఉన్న ఇళ్లను పూర్తిగా ప్రభుత్వం ధ్వంసం చేయడం జరిగిందని, మోసం చేసిన ఇండ్ల బాధితులకు నష్టపరిహారం అరకొరగా యిచ్చి చేతులు దులుపుకునే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని, దానికి వ్యతిరేకంగానే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారం రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ స్పందించడం లేదని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల బాధితులు ఇండ్ల బాధితులతో ఛలో కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామని ప్రభుత్వ 24 లోపు స్పందించి ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టకపోతే ముట్టడి చేసిన తీరుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.లాల్ మహ్మద్, ఆంజనేయులు రాజు, రామ్‌లాల్ తదితరులు ఉన్నారు.



కోడేరు : చారగొండ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా దళితులు, బలహీన వర్గాలు కోల్పోయిన ఇండ్లకు నష్ట పరిహారంతోపాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్‌తో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్లు కోల్పోయిన బాధితులు చేస్తున్న నిరాహార దీక్షలకు మద్దతుగా ఈనెల 24న వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ పిలుపునిచ్చారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం దళితులు, బలహీన వర్గాల వారి ఇండ్లను కూల్చినేలమట్టం చేసిందని, బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని బాధితులు నిరహార దీక్షలు చేస్తూంటే ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేనిచో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ఇండ్లు కోల్పోయిన బాధితులకు అండగా నిలవాలని ఆయన కోరారు.

మంద కృష్ణను అడ్డుపెట్టుకొని వర్గీకరణను అడ్డుకుంటున్న మాలలు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సతీష్ మాదిగ
- 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో ఏ రోజు వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడని మాల నేతలు
- మొదటి నుంచి వర్గీకరణను అడ్డుకున్న మాల సంఘాలు, నేతలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆగష్టు 1న సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వగా.. అ తీర్పు మీద రివ్యూ పిటిషన్ వేసిన మాల నేతలు... రివ్యూ పిషషన్స్ ను సుప్రీం కోర్టు కుట్టి వేసిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సతీష్ మాది అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టు సూచనలకు అనుకూలం గా ఎస్సీ వర్గీకరణ చేసిన సమయంలో, వర్గీకరణలో కొన్ని మాల కులాలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ దగ్గరకు వచ్చిన మాల నేతలు వచ్చారు. లక్ష డప్పులు మోగలేదన్న బాధలో ఉన్న మంద కృష్ణ.. తన మనస్సులో వర్గీకరణ ఇప్పుడు జరగవద్దని కూడా కోరుకుంటున్న సమయంలో మాల నేత వెంకటేష్ నేతకాని, హోలియా దాసరి, మహర్, మితుల అయ్యవారు, మాల దాసరి, కులాలు మంద కృష్ణకు కలిశారు. 30ఏళ్ల మాదిగ వర్గీకరణ ఉద్యమంలో కలసిరాని మాల కులస్తులను వెంటేసుకొని సీఎం రేవంత్ రెడ్డిని కలసి, వర్గీకరణలో లోపాలు ఉన్నాయని, వర్గీకరణను నిలుపుదల చేసి మళ్ళీ ఇంకంతా సమాచారం కొరకు మార్చి 10వరకు గడువు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా మంద కృష్ణ మీద గౌరవంతో మార్చి 10 వరకు సీఎం రేవంత్ రెడ్డి గడువు ఇచ్చారు. మాల నేతలు వర్గీకరణను అడ్డుకోవటానికి మంద కృష్ణ బుజం మీద తుపాకీ పెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన వర్గీకరణను కాల్చుచున్నారు. మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్నారనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంద కృష్ణ మాదిగ మాల నేతల ఉచ్చులోంచి బయటపడాలని ఆయన హితవు పలికారు. జస్టిస్ షేమీమ్ అక్తర్ చేసిన వర్గీకరణ శాస్త్రీయ పద్దతిలో, సుప్రీం కోర్టు సూచనలతో ఏంపరటికల్ డేటాతో ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా చేశాడని, మంత్రి దామోదర్ రాజనర్సింహా చెబుతుంటే అతనిని మంద కృష్ణ ఎదురుకోలేక తిట్ల దండకానికి దిగడం నిరంకుశ రాజకీయ విధానాలకు నిదర్శనమ న్నారు. 30ఏండ్ల వర్గీకరణ ఉద్యమంలో దామోదర్ రాజనర్సింహా ను ఎన్నిసార్లు మంద కృష్ణ కలిశాడో చెప్పాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నదని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన తర్వాత, సీఎంను కలవటానికి దామన్న దగ్గర కు వచ్చి సీఎం దగ్గరకు నన్ను తీసుకుపోండని మంద కృష్ణ బ్రతిమిలాడిన ఆయన దిగజారుడుకు నిదర్శనమ న్నారు. సీఎం తమ్ముడి బిడ్డ ఎంగేజిమెంట్‌లో మంద కృష్ణను హీరో లాగా చూపుతూ నడిచింది దామన్న కాదా అని గుర్తు చేశారు. మంద కృష్ణ నీవు బీజేపీతో తిరుగుతూ అసెంబ్లీలో వర్గీకరణ ప్రకటనను మందకృష్ణ మాదిగ జీర్ణించుకోలేకపోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దామోదర్ రాజనర్సింహా చొరవ తీసుకోకపోతే వర్గీకరణ ఇంత తొందరగా అయ్యేది కాదన్న విషయం మందకృష్ణకు తెలవదా అన్నారు. బీజేపీకి లాభం చేకూ రని వర్గీకరణ ఇప్పుడు వద్దని తలంచిన మంద కృష్ణకు మాల నేతలు తోడైనారు. ఎస్సీ వర్గీకరణకు ఆలస్యం చేయుటకు కుట్రలు మొదలు పెట్టారని దీనిని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ గమనించాలని ఆయన సూచించారు. మందకృష్ణ కుట్రలో భాగంగా వర్గీకరణకు అండగా ఉన్న దామన్నను మాదిగ వ్యక్తి కాదని, ఆరోపిస్తూ అవమాన పరుస్తున్నాడు. డప్పు కొట్టక పోతే దామన్న మాదిగ కాదా? మంద కృష్ణ నీ ఇద్దరు కొడుకులకు, నీ అల్లుడికి డప్పుకొట్టడం వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణలోని మాదిగలకు ఎంత మందికి డప్పు కొట్టడానికి వచ్చు అని నిలదీశారు. ఒక మీటింగ్‌లో దామన్న మాట్లాడుతూ ఇంకా ఎన్ని రోజులు డప్పులు కొట్టాలి. చెప్పులు కుట్టాలి. డప్పులు కొట్టిన చేతులు కంప్యూటర్‌లు పట్టాలి. చెప్పులు కుట్టిన చేతులు చరిత్ర సృష్టించాలని అన్నాడని గుర్తు చేశారు. అట్లా అనుకుంటే మంద కృష్ణ మాదిగ అసలు ఎస్సీ సామాజిక వర్గం కాదు.. బీజేపీ సిద్ధాంతం ప్రకారం మంద ఏలీయా క్రిస్టియన్ బీసీసీ గ్రూప్. మాదిగ సమస్యలో ఏలే పెట్టొద్దని ఆయన హితవు పలికారు. అందుకే బీజేపీ కొమ్ముకాస్తున్న మంద కృష్ణ మాదిగ రాజకీయ విధానాలను గమనించి మాదిగలంతా ఏకతాటిపైకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్న వర్గీకరణకు సంపూర్ణ మద్దతు పలకాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షలకు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో అన్నిరకాల వసతులు అందుబాటులో ఉన్నాయని ఇంటర్మీడియట్ బోర్డ్ అన్ని రకాల చర్యలతో విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దశరథ రాము, కురుమూర్తి, వినయ్ కుమార్, రాగమయి, మయూరి, స్వర్ణలత, కృప, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధాశ్రమంలో చిన్నారుల జన్మదినం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బౌరు విజయలక్ష్మి సురేందర్ సింగ్ మనవళ్లు బౌరు శౌర్య వీర్ సింగ్, రిషి రాజ్ సింగ్ రెండవ జన్మదినం సందర్భంగా శనివారం పట్టణంలోని విశ్వశాంతి వెల్ఫేర్ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేకు కట్ చేసి చిన్నారుల జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు తమ వంతుగా 25 కిలోల బియ్యం, పండ్లు, బెడ్లు, బిస్కెట్ ప్యాకెట్ల బట్టలను పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులు చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఆశ్రమ నిర్వాహకులు కోశాధికారి చిట్టిబాబు, ఆశ్రమ సూపరిడెంట్ శివశంకర్‌లను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో బౌరు రాహుల్ సింగ్, సునీల్ సింగ్ వృద్ధాశ్రమ సిబ్బంది వెంకటేశ్వరమ్మ విష్ణు, జ్యోతి, చిన్నమ్మ బాలీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



బిజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం బిజినపల్లి మండలంలో మొక్కజొన్న కంకి ఏర్పడే దశలో ఉంది. వివిధ రైతు పొలాలలో పూతనంతరం వచ్చే ఎండు తెగుళ్ల గమనించడం జరిగింది. సాధారణంగా నీరు ఎక్కువగా పారించడం వల్ల ఇది వ్యాపిస్తుంది. దీని వల్ల మొక్కలు అన్నీ ఎండిపోయి చనిపోతాయి. దీనినీ తొలి దశలోనే తెగుళ్ల వ్యాపించిన ఎండిపోయిన మొక్కలను ఏరి దూరంగా పడేసి నాశనం చేయాలి. అలాగే పొలం అంతా మొక్కల మొదళ్ళలను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు/ లీటర్ నీటిలో లేదా ఎకరాకు 600 గ్రాములు చొప్పున తడుపుకోవాలని రైతులకు తెలిపారు. వట్టెం మషన్న పొలంను సందర్శించారు. కార్యక్రమంలో రైతులు పొడిదల వెంకటయ్య, మహమూద్, సుందర్‌రావు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి : కేసు నమోదు

తెలకపల్లి : ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన లింగమయ్య(58) శనివారం గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువు వద్ద స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య సావిత్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా వార్షికోత్సవ సంబురాలు



నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవ సంబరాలు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యావేత్త నాంపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుధాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందింపజేసేలా కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక యజ్ఞంలా సాగుతోందని పేర్కొన్నారు. విద్యా విజ్ఞానము క్రమశిక్షణ దేశభక్తిని పెంపొందింపజేసేలా కృషి చేస్తున్నామని కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ పాటవాలు కనపరుస్తూ ముందుకు సాగుతున్నారని సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ నాయకత్వంలో సీనియర్ లెక్చరర్ సదానంద గౌడ్, అధ్యాపకులు అంకితభావంతో చక్కగా వాళ్ళు పనిచేస్తున్నారన్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వింటుంటే ఆనందంగా ఉందన్నారు. చక్కటి సాంస్కృతి కార్యక్రమాలతో జానపద దేశభక్తి భావంతో కూడిన చక్కటి పాటలతో విద్యార్థుల ప్రోగ్రామ్స్ ఆకట్టుకున్నాయి. కళాశాల టాపర్స్‌కు కళాశాలలో నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాముడు, రమాకాంత్, బాలరాజు, భీమేష్, మల్లేష్, శ్రీనివాస్, బాలయ్య, జుబేర్, బిల్కిస్ బేగం, లక్ష్మయ్య, సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-బిజినేపల్లి

సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మెగాఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రి సౌజన్యంతో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ శివకుమార్ తెలిపారు. ఈ హెల్త్ క్యాంపుకు ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అనుబంధంగా సంపూర్ణ సురక్ష కేంద్రం, వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థలు గ్రామాలలో హెచ్ఐవీ/ఎయిడ్స్ వంటి వ్యాధులపై హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఉచిత హెల్త్ క్యాంపును ఉపయోగించుకొని హెచ్ఐవీ/ఎయిడ్స్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ శ్రీజ ప్రసన్న మాట్లాడుతూ హైపోటైటిస్ బీ, సీ వంటి వ్యాధులు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలపై ఉచిత రక్త పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్యాంపు ద్వారా బీపీ, షుగర్ ఉన్న వారికి మందులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఐటీసీ బంగారయ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, వైఆర్‌జీ కేర్ డీఆర్పీ శ్రీకాంత్ రెడ్డి, సూపర్వైజర్ రామకృష్ణ, లింక్ వర్కర్స్ భాస్కర్, భాగ్యలక్ష్మి, వాణి, ఎస్ఎస్‌కే (ఓఆర్‌డబ్ల్యూ) ఆంజనేయులు, ఆశా వర్కర్లు నాగజ్యోతి, వసంత, రామానుజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని ఎస్ఆర్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు బోధన చేశారు. విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. విద్యార్థి ప్రిన్సిపాల్ సెక్రటరీగా గౌతం, డీఎస్ ఈగా శివ, ఆర్‌జేడీగా చేతన్, డీఈవోగా గణేష్, ఎంఈఓగా సహస్ర, కరస్పాండెంట్‌గా జాహ్నవి, ప్రిన్సిపాల్‌గా సిద్ధార్థ, వైస్ ప్రిన్సిపాల్‌గా రెహన్ తాపిక్‌తో పాటు 46 మంది ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలిగా ఎం.నందిని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా ఆర్.ప్రదీప్, ఆర్‌జేడీగా బాలరాజు, జిల్లా కలెక్టర్‌గా పూజ, జాయింట్ కలెక్టర్ భవాని, బయాలజీ సైన్సు టీచర్ భాను ప్రసాద్‌గా వహరించారు. అనంతరం ఉత్తమంగా బోధించిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రో లు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారా యణ, శ్రీధర్, సతీష్, చంద్రశేఖర్, కల్పన, శ్యాంసుందర్ అజ్మతుల్లా, లక్ష్మణ్, శ్రీనివాసులు, గోపి, మల్లారెడ్డి, శ్యామల గౌరి, విజయ, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : విద్యార్థినీ, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు చేపట్టి పలువురిని ఆకట్టుకున్నారు. శనివారం మండల పరిధిలోని మాదారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన వేడుకలో భాగం గా విద్యార్థినీ, విద్యార్థులు చక్కటి వేషధారణతో ఒక్కరోజు వివిధ పదవులు చేపట్టి తాము చేపట్టిన పదవి బాధ్యతలకు అనుగుణంగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. స్వయం పరిపాలన వేడుకలో భాగంగా విధి నిర్వహణలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. స్వయం పరిపాలన వేడుకలో ప్రధానోపాధ్యాయురాలిగా అక్షర, విద్యాశాఖ మంత్రిగా ఇందు, కలెక్టర్‌గా దీక్షిత, డీఈవోగా కావ్యశ్రీ, ఎంఈఓగా సిరిలు వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయ బృందం శివకుమార్, మాధవరావు, కృష్ణ య్య శ్యామలయ్య, కృష్ణ, అప్పారావు, సాజిద్, చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ జంగమ్మ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చంపేట : పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠంశాలు బోధించారు. డీఈవోగా వర్షిత, ఎంఈఓగా శ్రీమన్, ప్రధానోపాధ్యాయురాలిగా అమోఘ జవాలి వ్యవహరించారు. కార్యక్రమంలో బిచ్చ నాయక్, ఉపాధ్యాయులు జానకమ్మ, శశికళ, సాధన, సునీత, వెంకటరమణ, నర్సింహా, ఆఫీస్ సబార్నెట్ ఉన్నారు.





4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల-నారాయణపేట
ఆదివారం | ఫిబ్రవరి 22, 2025 | www.navatelangana.com

పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యం

• జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి హృదయరాజ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పట్టుదలతో చదివితే ఏదైనా సాధించొచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి హృదయరాజ్ విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. నేటి సమాజంలో విద్యతోనే గుర్తింపు, హోదా లభిస్తుందని తెలిపారు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థులు తమ జీవితాలను ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించి అందుకు తగినట్లు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు ఉన్నత విద్యలో రాణించినప్పుడే తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు వస్తుందన్నారు. విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ వీరన్న కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఇష్టపడి చదివి రానున్న పబ్లిక్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి కళాశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం పరిశీలన



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ జూనియర్ కళాశాల గట్టులో జరిగే ఆరో తరగతి విద్యార్థుల గురుకుల ప్రవేశ పరీక్ష టీజీ సెట్-2025 ఆదివారం ఉదయం 11గంటలకు మొత్తం విద్యార్థులు 262 మంది విద్యార్థులు హాజరవ బోతున్నారు. పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు కళాశాల ప్రిన్సిపా గుంటి గోపి లత శనివారం ఒక ప్రకటన తెలిపారు. కనుక అందరూ సమయం హాజరుకావాలని ఆమె తెలిపారు.

నేషనల్ సైన్స్ డే సైన్స్ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అందులో భాగంగా కేటీ దొడ్డి, ధరూర్ నుంచి 10 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల వారి అభిప్రాయాలను తెలుసుకొనుటకు కంప్లైంట్స్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రాఘవేంద్ర, ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జాతీయ స్థాయిలో బహుమతి



నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని తప్పెట్ల ముడుసు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఇ-విద్యాలోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లో భారతదేశమంతటా సాంకేతిక వినియోగంపై నిర్వహించిన బ్రాన్సి ఛాలెంజ్ పోటీలలో తప్పెట్లమోర్సు ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్, ఈ విద్యాలోక రాష్ట్ర ఇంచార్జి సుచిత్ర తెలిపారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కృత్రియ మీదస్సు ఏ-వన్ వ్యవసాయన్ని మరింత సమర్థవంతంగా లాభదయాకంగా మార్చే విధానాలను తప్పెట్లమోర్సు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏదో తరగతి విద్యార్థులు బి.షర్మిల, బి.ఇందు బెంగుళూరు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రదర్శనలో వివరించి జాతీయస్థాయి ద్వితీయ బహుమతిని ఈ -విద్యాలోక సీఈఓ బృంద చేతుల మీదుగా అందుకున్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, నర్సింహులు, రాఘవేంద్ర, రియాజ్, మోసెస్, మండల కో-ఆర్డినేటర్ రంగస్వామి, మంజుల, తల్లిదండ్రులు అభినందించారు.

బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ - గట్టు

మండలం పరిధిలోని గంగిమన్ దొడ్డి గ్రామానికి చెందిన రాముడు శనివారం ఉదయం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకొని గద్వాల జిల ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చురీలో ఉన్న ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా, అక్కడే ఉన్న ధరూర్ మండల ఎమ్మార్వోతో మాట్లాడి, బాధిత మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా సాయం అందేలాచూడాలని, తన ఉద్యోగాన్ని తన భార్యకు వచ్చేవిధంగా కృషిచేయాలని, ఎమ్మార్వోని కోరారు. ఆమెవెంట, రాములు, తిరుమలేష్, గంజిపేటరాజు, మునిమౌర్య, ఎండి.మాజ్, నరసింహులు, ఆంజనేయులు, కామేష్ తదితరులు ఉన్నారు

అన్నదానం నిర్వహించిన ఈశ్వర్ రెడ్డి



నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

మానవ సేవయే మాధవ సేవ అని రోహిణి ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ అధినేతలు ఈశ్వర్ రెడ్డి అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయ న శివ స్వాములకు అన్నదానం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా, మండలం వీరపురం గ్రామానికి చెందిన తన తల్లితండ్రులు ఐజ అనంతమ్మ, ఐజ పెద్ద లక్ష్మి రెడ్డి జ్ఞాపకార్థం శ్రీశైలంకు కాలి నడకన వచ్చే భక్తులకు గత 10ఏళ్ల నుంచి రోహిణి ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సిడ్స్ అధినేతలు అన్నదానం చేస్తున్నారు. రైతు కుటుంబంలో జన్మించిన ఈశ్వర్ రెడ్డి, తన సోదరుడు రంగారెడ్డి చిన్నప్పుడు నుంచి తల్లితండ్రులను స్ఫూర్తిగా తీసుకుని వ్యవసాయరంగంలో రాణించారు. వ్యాపార రంగంలోనే కాకుండా సామజిక, ఆధ్యాత్మిక సేవాలో ముందు ఉంటూ ఆయా కార్యక్రమలకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తూ ముందుకు వెళున్నారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోని మరేందరో ఆధ్యాత్మిక కార్యక్రమలలో వివిధ ఫెస్టిసైడ్స్ దుకాణం యజమానులు ముందుకు రావాలని కోరారు.

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ముఖ్యమంత్రి

• బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

విద్యాశాఖను ముఖ్యమంత్రి తన వద్ద ఉంచుకొని విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 50 మందికి పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా, విద్యాశాఖపై రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూకూడా చేయలేదన్నారు. వెంటనే విద్యాశాఖా మంత్రిని నియమించాలి. రాష్ట్రంలో కార్పోరేట్ స్కూల్స్ కాలేజీల దోపిడీ ఎక్కువ అయిపోయింది. ప్రయివేటు కార్పోరేట్ స్కూల్స్, కాలేజీలపై రేవంత్ రెడ్డి నోరు విప్పాలి. చిన్నచిన్న స్కూల్స్, కాలేజీలపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. కార్పోరేట్ స్కూల్స్, కాలేజీలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.

24న రాష్ట్ర కార్యవర్గ సమావేశం

జోగులాంబ గద్వాల : ఈనె 24న హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల సమావేశం సికింద్రాబాద్‌లోని జేబీఎస్ బస్టాండ్ దగ్గర నిర్వహిస్తు న్నట్లు పోగుల రాజేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు, కార్యకర్తలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు తరలి వచ్చి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ముగిసిన ప్రతిభ ఉత్సవాలు

గట్టు : మండలస్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ప్రతిభ ఉత్సవాలు 2025లో భాగంగా ప్రాథమిక పాఠశాల మాచర్లలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు శనివారం మండల విద్యాధికారి వి.నల్లా రెడ్డి చేతులమీదుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు చేతులమీదుగా మండలంలోని పీఎస్ హెచ్ఎంలు, ఎం.రామన్ గౌడ్, ఎం.రాంబాబు, దీనావతి, శశికళ చేతుల మీదుగా బహుమతి అందజేవారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, సీఆర్పిలు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయండి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర బడ్జెట్‌లో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి.నరసింహ పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో జిల్లా సదస్సు ఉంటుందని తెలిపారు. సదస్సులో కార్మిక వర్గానికి కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని వివరించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు హాజరుకానున్నారని తెలిపారు. సదస్సుకు జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి, గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప, ధరూర్ మండల సీఐటీయూ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు చేపట్టాలి

• కలెక్టర్ బీ.యం.సంతోష్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా జిల్లా వ్యాప్తంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మండలాల వారీగా తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలో, మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో తాగునీటి సరఫరా ప్రభావితంగా కొనసాగేలా బల్క్ వాటర్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్, సింగిల్ ఫేజ్ చేతిపంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. అదనంగా వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడా బ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పీడబ్ల్యూఎస్ మోటార్లు, పైప్‌లైన్లు పూర్తిగా పరిశీలించి, 15 రోజుల్లోగా అన్ని మరమ్మత్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీటి మొత్తం డిమాండ్, సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్క్ వాటర్ సప్లై పద్ధతిగా సాగేలా గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలు పరస్పర సమన్వయంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు పర్యటనలు నిర్వహించి, నీటి వసతులు, మౌలిక సదుపాయాలు, నీటి నాణ్యత, శుద్ధి (క్లోరినేషన్), రిజిస్టర్లు పరిశీలించాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా గ్రామాల్లో పర్యటించి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకట రమణ, ఈఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

వోల్టేజ్ సమస్యలను లేకుండా కృషి చేస్తాం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ - గట్టు/ ధరూర్

వోల్టేజ్ సమస్యలను లేకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలం పరిధిలో మల్లాపురం తాండా సమీపంలో సిద్దోనిపల్లి గ్రామంలో నూతన సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. మల్లాపురం తాండా సమీపంలో సిద్దోనిపల్లి గ్రామానికి సంబంధించిన రూ.83 లక్షలు వ్యయం 33/11కెవి నిర్మాణం చేసిన సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గద్వాల ప్రాంతంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. రైతులు కరెంటు కోసం ఎన్నో ఇబ్బందులు పడేవారు కరెంటు లేక సరైన పంటలు లేక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకునేవారు. గతంలో పాలించిన నాయకులు గ్రామాలలో సరిగ్గా విద్యుత్ లేక ఎంతోమంది ఇబ్బందులను పడేవారు. రైతులైతే పంట పొలాల పండగ కాక సరైన నీళ్ల వసతి లేక ఎన్నో ఇబ్బందులు పడి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవాడని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుంచి ఈ ప్రాంతంలోని రైతుల యొక్క కష్టాలను తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యంగా తాగునీరు విద్యుత్తు వంటి సమస్యలతో ఎంతోమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సబ్ స్టేషన్లను ఏర్పాటు కృషి చేశానన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో ట్రాన్ఫారంలు పంపిణీ చేశాను. రైతులకు నీటి సమస్యను విద్యుత్ సమస్యను లేకుండా కొంతమేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి నేతృత్వంలో రైతులకు 24 గంటల కరెంటు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటిని సహకరిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గం ప్రజలకు కరెంట్ అందజేస్తూ త్వరలోనే కొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు అయినవి. త్వరలోనే వాటిని కూడా సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకొని గ్రామాలలో లో-వోల్టేజ్ సమస్యలను లేకుండా చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో కరెంటు లేకపోతే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో విద్యుత్తును ఉపయోగించుకోవాలని కోరారు. విద్యుత్ అధికారులకు శ్రమకు విలువ కట్టలేదని ఏ ఒక్క చిన్నగా విలువైన వ్యాపార సంస్థ అయిన పెద్ద ఇండస్ట్రీ అయిన ప్రతిదానికి కరెంటు ఉండాల్సిందే కాబట్టి కరెంటు అధికారులు అనునిత్యం పని చేయడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో కరెంటు పోవడంతో ప్రజలు అధికారులను ప్రజా ప్రతినిధులను తప్పుగా అర్థం చేసుకుంటారు. వారి సమస్యలను అర్థం చేసుకొని వారికి సహకరించాలని కోరారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గంలో ఏ ఈ గ్రామంలో కూడా లో-వోల్టేజ్ కరెంటు లేకుండా చూసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మరి కొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు ట్రాన్స్‌ఫారంలో తీసుకువచ్చే విధంగా నా సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ అందరి ఆశీస్సులతో మరొక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి, మాజీ జడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత రామకృష్ణారెడ్డి, నాయకులు చక్రధర్ రావు, వెంకన్న గౌడ్, ఆంజనేయులు చంద్రశేఖర్, తిమ్మప్ప, తిక్క, గోపి, సురేష్ నాయక్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.


'ప్రభుత్వ నిబంధన ప్రకారం పని చేయండి'



నవ తెలంగాణ - ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వ నిబంధనలను ప్రకారం చేయాలని ఏపీవో సత్య ప్రకాష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కొలతలు ప్రకారం పని ఇలా చేస్తున్నారు ఎంతమంది పని ప్రదేశంలో ఉన్నారు. తదితర అంశాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొలతల ప్రకారం పనులు చేస్తే కూలీలకు గిట్టుబాటు కూలి డబ్బులు వస్తాయన్నారు.పని చేసిన కూలీలకు ఎలా కొలతలు ఇస్తున్నారు. ఎలా కొలతలు చేస్తున్నారని కూలీలతో మేట్ రామ్ అంజితో అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కూలీలు మాట్లాడుతూ పనిచేయ డానికి గడ్డపారాలు పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి సరఫరా కావటం లేదని కూలీలకు సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



నవతెలంగాణ-నారాయణపేట

మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం జిల్లాస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో విద్యార్థులకు అవగాహన కల్పించుటలో భాగంగా జిల్లాస్థాయిలో 10వ తరగతి, జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వ్యాస రచనలో భాగంగా మత్తు పదార్థాలు వ్యసనం-వాటి దుష్ఫలితాలు, చిత్రలేఖనంలో భాగంగా మత్తు పదార్థాల వల్ల కలిగే పరిణామాల పై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఉద్దేశ్యం జిల్లాను రాష్ట్ర స్థాయిలో డ్రగ్స్ రహిత జాబితాలో మొదటి స్థానంలో ఉంచడానికి ప్రతి పాఠ శాల, కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వాటి వల్ల ఎదుర్కొనే సమస్యలను అవగాహన కల్పిస్తున్నామని, అవగాహన వల్ల యువతకు మంచి మార్గాల అన్వేషణ జరుగుతుందని, నషా ముక్త్ భారత అభియాన్ వాలంటీర్లు లక్ష్మీకాంత్, కుమారి సంధ్య అన్నారు.కార్యక్రమంలో వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ శాఖ ఎఫ్ఆర్ఓ సాయి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సింగ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి రిమాండ్



నవతెలంగాణ-దామరగిద్ద

దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో చంద్రమోల్ల వెంకటప్ప అనే వ్యక్తి ఈనెల 10వ తేదీన మన్యంకొండ జాతర వెళ్ళగా 13న తెల్లవారు జమున తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరుగా పడి ఉన్నాయని, అంతేగాక ఇంట్లోని బీరువా తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న మ్యాట్నీలు, ఒక బ్రాస్లెట్, చెవి దుద్దులు, మూడు బంగారు వస్తువులు అందాజా ఒక తులం ఉంటాయని, ఒక లక్ష రూపాయలు డబ్బు పోయాయని వెంటనే దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా దామరగిద్ద ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా 13న అర్ధరాత్రి కుక్కలు బాగా మొరుగుతుండగా ఇంటి పక్కల తమ్ముడు వరుసైన చంద్రుల్ల గోవింద్ బయటికి వెళ్లి చూడగా ఎవరో మనుషులు అరుస్తున్న శబ్దాలు రాగా ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ వెళ్లడం జరిగిందని, అయితే అరుస్తున్న వ్యక్తి చింత మల్ల నర్సమ్మ దగ్గరికి వెళ్లి అడగగా ఆమె టాయిలెట్ కోసం బయటకు రాగా గుర్తు తెలియని వ్యక్తి తన ఇంటి తలుపుల దగ్గరకు రావడం చూసానని, అది చూసి అరవడంతో అతను పారిపోయాడని వెంటనే ఇంటి పక్కల వాళ్ళు, మరికొందరు కలిసి వెళ్లి చూడగా ఆ గుర్తుతెలియని వ్యక్తి ఒక బైకు దగ్గరికి పరిగెత్తుకుంటూ వస్తున్నాడని, అక్కడ అందర్నీ చూసి బైకు వదిలి ఆ వ్యక్తి పారిపోయాడని బైక్ నంబర్ **KA 32HA 7310** పల్సర్ బైక్ ఉంది. ఆ నెంబర్ ఆధారంగా అడ్రెస్ వివరాలు తెలుసుకొని వెళ్లగా శ్రీను అనే వ్యక్తి తన దగ్గర వేరే ఊరికి వెళ్ళొస్తానని నా బైక్ తీసుకొని వెళ్ళాడు. బైకు సంబంధించిన వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడి పేరు బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాసులు తండ్రి సాయప్ప వయసు 23ఏళ్ల కూలి పని చేస్తుండేవారు. సిలర్ కోటె గ్రామం, సెడం తాలూకా, కలబుర్గి కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించి అక్కడ వెళ్లి విచారించి నిందితుని పట్టుకొగా అతను ఇంతకుముందు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో రిమాండ్ చేయడం జరిగిందని, అతను మళ్లీ దామరగిద్ద లోని ఉల్లిగుండం గ్రామంలో దొంగతనానికి పాల్పడని, అతడు పాత నేరస్తుడుగా గుర్తించి అతని వద్ద నుండి మ్యాట్నీలు, గోల్డ్ చెవి కమ్మలు మొత్తం 5.9 గ్రామాల బంగారాన్ని, రూ.60 వేలు రికవరీ చేసి నిందితుని శనివారం రిమాండ్ చేయడం జరిగిందని నారాయణపేట సీఐ శివకుమార్ తెలిపారు. కేసులో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన ఎస్ఐ రాజు, క్రైమ్ టీం రాము, ఆంజనేయులు, లింగ మూర్తిలను సీఐ అభినందించారు.

మట్టి ఖర్చుల కొరకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-ధరూర్

మండల పరిధిలోని గంగిమాన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ రాముడు ధరూర్ మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్, సిబ్బంది మట్టి ఖర్చుల కొరకు రూ.30 వేలు మృతుడి తండ్రికి అందజేశారు.

క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. గద్వాల జిల్లా కేంద్రం అఖర్ అలీ వీధి ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గద్వాల జిల్లా కేంద్రంలోని నోబుల్ స్కూల్ గ్రౌండ్‌లో అఖర్ అలీ వీధి యూత్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగిందని, విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రికెట్, కబడ్డీలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగిందన్నారు. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్‌కు కూడా సెలెక్ట్ కావాలని ఆకాంక్షించారు. క్రీడలు ప్రతి ఒక యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుందన్నారు. వార్డ్ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువనే చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలి మా వార్డ్, మీ తల్లిదండ్రులకు గద్వాల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరు భావంతో కలిసిమెలిసి కీడను ప్రదర్శించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్ , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ వైస్ ఎంపీపీ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని మార్లబీడు సీసీ రోడ్డు నిర్మాణానికి లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన జరిగినదిఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో అభివృద్ధి కోసం ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరిగింది. సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాష్ట్రంలోని ప్రతి గ్రామాల్లో అభివృద్ధి చెందాలని గ్రామాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణంలో పూర్తిచేయాలని ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టడం జరిగినది.భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. త్వరలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసే ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి, డి.వైస్ రామన్న, ఆనంద్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, చంద్రశేఖర్ మహబూబ్, హనుమంతు రెడ్డి, సురేష్ నాయక్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.